తెలంగాణ ప్రభుత్వము

# తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ
# శ్వేత పత్రం

ఇంధన శాఖ

# సూచిక


| క్రమ సంఖ్య | అంశం | పేజీ సంఖ్య |
|---|---|---|
| 1 | **పరిచయం** | **4-6** |
| 1.1 | జాతీయ విద్యుత్ రంగం యొక్క పరిశీలన | 4 |
| 1.2 | విద్యుత్ రంగంలో ఇటీవలి పరిణామాలు | 5 |
| 1.3 | తెలంగాణ విద్యుత్ రంగం 2014 నుండి 2023 వరకు | 6 |
| 1.4 | తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ పనితీరు | 6 |
| 2 | **మౌలిక సదుపాయాలు** | **7-13** |
| 2.1 | ఒప్పంద సామర్థ్యం | 7 |
| 2.2 | TSGENCO కెపాసిటీ అడిషన్ | 8 |
| 2.3 | రాష్ట్ర విభజనకు ముందు తర్వాత Projects | 8-9 |
| 2.4 | రాష్ట్ర ఏర్పాటు తర్వాత చేపట్టిన ప్రణాళికలు | 9 |
| 2.5 | నిర్మాణంలో ఉన్న Projects | 9-10 |
| 2.6 | ఛత్తీస్‌గఢ్ నుండి విద్యుత్ | 10-12 |
| 2.7 | TSTRANSCO అదనపు సామర్థ్యం | 12 |
| 2.8 | TSDISCOMల అదనపు సామర్థ్యం | 13 |
| 3 | **విద్యుత్ సరఫరా స్థితి** | **14-18** |
| 3.1 | గత తొమ్మిదేళ్ల బేస్ లోడ్ Vs డిమాండ్ | 14 |
| 3.2 | గరిష్ఠ డిమాండ్ | 15 |
| 3.3 | ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లో తెలంగాణకు ప్రత్యేక ప్రతిపత్తి | 16 |
| 3.4 | రంగాల వారీగా వినియోగం | 16-17 |
| 3.5 | వ్యవసాయానికి సరఫరా | 17-18 |

| | | |
|---|---|---|
| **4** | **ఆర్థిక స్థితి** | **19-21** |
| 4.1 | టిఎస్ GENCO | 19-20 |
| 4.2 | టిఎస్ TRANSCO | 20 |
| 4.3 | టిఎస్ DISCOMS | 21 |
| **5** | **టిఎస్ డిస్కమ్‌ల ఆర్థిక ఇబ్బందులు** | **22-28** |
| 5.1 | పేరుకుపోయిన డిస్కమ్‌ల నష్టాలు | 22 |
| 5.2 | ఆర్థిక ఇబ్బందులకు గల కారణాలు | 23-25 |
| 5.3 | ప్రభుత్వ బకాయిలు | 25-26 |
| 5.4 | నిర్వహణ మూలధన రుణాలు | 26-27 |
| 5.5 | నెలవారి TS డిస్కమ్‌ల సగటు వసూలు & వ్యయం | 27-28 |
| 5.6 | విద్యుత్ కొనుగోలు కోసం SCCLకి చెల్లించవలసినవి | 28 |
| **6** | **సారాంశం** | **29-30** |

# 1. పరిచయం

## 1.1 జాతీయ విద్యుత్ రంగం యొక్క పరిశీలన

ఉత్పత్తి వినియోగంలో 30.11.2023 నాటికి 4,26,131.6 మెగావాట్ల స్థాపిత సామర్థ్యంతో
భారతదేశం ప్రపంచంలోనే మూడవ స్థానంలో ఉంది.

| క్రమ సంఖ్య | వనరు | స్థాపిత సామర్థ్యం |
|---|---|---|
| 1 | బొగ్గు | 2,06,825.5 MW |
| 2 | గ్యాస్ | 25,038.2 MW |
| 3 | డీజిల్ | 589.2 MW |
| 4 | న్యూక్లియర్ | 7,480.0 MW |
| 5 | హైడ్రో | 46,880.0 MW |
| 6 | పునరుత్పాదక శక్తి | 1,32,698.5 MW |
| | మొత్తం | 4,26,131.6 MW |

సెప్టెంబరు 2023లో 2,39,931MW జాతీయ స్థాయిలో గరిష్ఠ డిమాండ్‌ను నమోదుచేయబడింది. సెప్టెంబరు 2024లో 2,56,531 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్‌ను CEA అంచనా వేసింది. విద్యుత్ అవసరాలు మరియు గరిష్ఠ డిమాండ్ కోసం CEA 20వ ఎలక్ట్రిక్ పవర్ సర్వే (EPS) ప్రకారం దిగువ చూపిన విధంగా అంచనా వేసింది.

| వివరములు | సంవత్సరం | | | CAGR | |
| --- | --- | --- | --- | --- | --- |
| | 2021-22 | 2026-27 | 2031-32 | 2021-22 to 2026-27 | 2026-27 to 2031-32 |
| విద్యుత్ ఆవశ్యకత (MU) | 13,81,646 | 19,07,835 | 24,73,776 | 6.67% | 5.33% |
| గరిష్ట డిమాండ్ (MW) | 2,03,115 | 2,77,201 | 3,66,393 | 6.42% | 5.74% |

20వ EPS ప్రకారం తెలంగాణ రాష్ట్రం కొరకు గరిష్ట డిమాండ్ మరియు విద్యుత్ వినియోగం సూచించిన విధంగా అంచనా వేయబడింది.

| వివరములు | సంవత్సరం | | | CAGR | |
| --- | --- | --- | --- | --- | --- |
| | 2021-22 | 2026-27 | 2031-32 | 2021-22 to 2026-27 | 2026-27 to 2031-32 |
| విద్యుత్ ఆవశ్యకత (MU) | 70,871 | 92,967 | 1,20,549 | 4.63% | 4.11% |
| గరిష్ట డిమాండ్ (MW) | 14,176 | 19,529 | 27,059 | 5.48% | 5.23% |

## 1.2 విద్యుత్ రంగంలో ఇటీవలి పరిశీలన:

పునరుత్పాదక శక్తిలో అధిక వైవిధ్యాలను నిర్వహించే సామర్థ్యాన్ని అందించాల్సిన అవసరం ఉంది, దీని కోసం క్రింది చర్యలు తీసుకోవాల్సి ఉంది.

i. స్పిన్నింగ్ రిజర్వ్ యొక్క నిర్వహణ.

ii. 2024 నాటికి అన్ని థర్మల్ పవర్ స్టేషన్‌లలో సాంకేతిక కనిష్టాన్ని ప్రస్తుత సామర్థ్యంలో 60% నుండి 55%కి మరియు 2026 నాటికి 40%కి తగ్గించడం.

iii. థర్మల్ స్టేషన్ల ర్యాంప్ రేటును నిమిషానికి ప్రస్తుత సగటు 1% నుండి నిమిషానికి 3%కి పెంచడం.

iv. జలవిద్యుత్ పంపింగ్ స్టేషన్లు, బ్యాటరీలు మొదలైన ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్స్ (ESS) పెంపుదల.

## 1.3 తెలంగాణ విద్యుత్ రంగం 2014 నుండి 2023 వరకు

తెలంగాణ విద్యుత్ రంగానికి సంబంధించిన ముఖ్య గణాంకాలు క్రింది పట్టికలో చూపించబడ్డాయి:

| వివరములు | రాష్ట్రం ఏర్పడే సమయానికి (02.06.2014న) | ప్రస్తుత స్థితి (01.12.2023 నాటికి) |
|---|---|---|
| ఒప్పందం కెపాసిటీ (MW) | 7,778 | 19,475 |
| సౌర సామర్థ్యం (MW) | 74 | 6,123 |
| గరిష్ట డిమాండ్ (MW) | 5,661 | 15,497* |
| ఒక రోజులో గరిష్ట వినియోగం (MU) | 128 | 298 |
| తలసరి వినియోగం (kWh) | 1,356 | 2,126** |
| మొత్తం వినియోగదారులు (కోట్లలో) | 1.11 | 1.82 |
| సబ్సిడీ (FY 23-24) | Rs.3,600 Crs | 11,500 Crs |

* 30.03.2023న అత్యధిక గరిష్ట డిమాండ్ నమోదయింది.

** CEA గణాంకాలు (2021-22).

## 1.4 తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ పనితీరు

జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో తలసరి విద్యుత్ వినియోగంలో పెరుగుదల దిగువ చూపబడింది:

| | 2014-15 | 2021-22 |
|---|---|---|
| భారతదేశం మొత్తం | 1010 | 1255 |
| తెలంగాణ | 1356 | 2126 |
| తెలంగాణ ర్యాంక్ | 13 | 10 |

## 2. మౌలిక సదుపాయాలు

### 2.1 ఒప్పంద సామర్థ్యం

(ఎ) తెలంగాణ ఒప్పంద సామర్థ్యం 02.06.2014 నాటికి 7,778 మెగావాట్ల నుండి 01.12.2023 నాటికి 19,475 మెగావాట్లకు పెరిగింది.

తెలంగాణ ఒప్పంద సామర్థ్యం (MWలో) వివరాలు దిగువ చూపబడ్డాయి:

| రంగం | రాష్ట్రం ఏర్పడే సమయానికి | ప్రస్తుత సామర్థ్యం |
|---|---|---|
| TSGENCO | | |
| థర్మల్ | 2,282.50 | 4,042.5 |
| హైడెల్ | 2,082.76 | 2,442.76 |
| మొత్తం | 4,365.26 | 6,485.26 |
| సింగరేణి | 0.00 | 1,200.00 |
| అంతర్రాష్ట్ర హైడెల్ | 76.31 | 76.31 |
| ఉమ్మడి రంగం (గ్యాస్- APGPCL) | 31 | 24.51 |
| సౌరశక్తి | 74 | 5600 |
| గ్యాస్ | 926 | 807.31 |
| మినీ హైడెల్, బగాస్సే, బయోమాస్ మొదలైనవి. | 163 | 256.24 |
| కేంద్ర రంగం | 1,873 | 3,186.76 |
| సెంబ్‌కార్ప్ | 270.00 | 839.45 |
| ఛత్తీస్‌గఢ్ పవర్ | 0 | 1000 |
| మొత్తం ఒప్పంద కెపాసిటీ | 7,778 | 19,475 |

## 2.2 TSGENCO అదనపు సామర్థ్యం

రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నికర ఉత్పత్తి సామర్థ్యం 2,840 MW దిగువ చూపిన విధంగా పెరిగినది.

| విద్యుత్తు రకం | 02.06.2014 నాటికి స్థాపిత కెపాసిటీ (MW) | ఆ తర్వాత కెపాసిటీ జోడింపులు | ప్రస్తుత తేదీ నాటికి స్థాపిత సామర్థ్యం (MW) |
|---|---|---|---|
| థర్మల్ | 2,282.50 | 2,480 MW (KTPP-II: 600MW, KTPS-VII: 800MW, BTPS : 1,080MW)<br><br>తగ్గింపు: KTPS O&M: 720 MW (ఉపసంహరించుకుంది) | 4,042.50 |
| హైడెల్ | 2,082.76 | 360 MW (Lower Jurala HEP :240 MW Pulichintala HES :120 MW) | 2,442.76 |
| మొత్తం | 4,365.26 | 2,840 MW (720 MW (ఉపసంహరించుకుంది) | 6,485.26 |

## 2.3 రాష్ట్ర విభజనకు ముందు తర్వాత ప్రాజెక్ట్స్

విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యమును గణనీయంగా పెంచడానికి 2014కు ముందే ప్రణాళిక ప్రారంభించడం జరిగినది. కానీ యిట్టి ప్రాజెక్టులు రాష్ట్ర ఆవిర్భావం తర్వాతా పూర్తి చేయడం జరిగినది. ఇట్టి వివరాలు దిగువన పొందుపర్చడమైనది.

| క్రమ సంఖ్య | Project | కెపాసిటీ |
| --- | --- | --- |
| 1 | 1x800 MW కొత్తగూడెం TPS Stage-VII | 800 MW |
| 2 | 2x600 MW సింగరేణి TPP | 1,200 MW |
| 3 | 1x600 MW కాకతీయ TPP | 600 MW |
| 4 | 6x40 MW దిగువ జూరాల హైడ్రో ఎలక్ట్రిక్ Project | 240 MW |
| 5 | 4x30 MW పులిచింతల హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషన్ | 120 MW |
| | మొత్తం | 2,960 MW |

## 2.4 రాష్ట్ర ఏర్పాటు తర్వాత చేపట్టి పూర్తి చేసిన ప్రాజెక్ట్స్

రాష్ట్రం ఏర్పడిన తర్వాత, భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (BTPS) 4x270MW తో కూడిన 1080 MW ప్రణాళిక చేపట్టి పూర్తి చేయబడినది.

4x270MW (1080MW) భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ సబ్‌క్రిటికల్ టెక్నాలజీతో ప్రణాళిక చేయబడింది మరియు రూ.6.75 Cr/MW ఖర్చుతో రెండేళ్లలో పూర్తి చేయాలని భావించారు. అయితే ఈ ప్రాజెక్ట్ ఏడు (7) సంవత్సరాలలో రూ. 9.74Cr/MW ఖర్చుతో పూర్తిచేయడం జరిగింది. యిదే సమయంలో 800MW KTPS-VII దశను 48 నెలల్లో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో రూ. 8.01Cr/MW ఖర్చుతో పూర్తిచేయడం జరిగింది.

## 2.5 నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్స్:

దిగువ పట్టికలో చూపిన విధంగా మొత్తం 7,495 MW ఉత్పత్తి సామర్థ్యం నిర్మాణంలో ఉన్నది.

| నిర్మాణంలో ఉన్న PROJECTS | | | ప్రారంభమయ్యే అంచనా తేదీ |
| --- | --- | --- | --- |
| Yadadri (5X800MW) | MW | 4,000 | 2024-25 |
| NTPC (1X800MW) | MW | 800 | Feb,2024 |
| సౌరశక్తి | MW | 2,695 | 2024-25 |
| మొత్తం | MW | 7,495 | |

### (ఎ) యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్

TSGENCO నల్గొండ జిల్లాలో 4000MW (5x800MW) యాదాద్రి TPSని నిర్మించడానికి కార్యాచరణ చేపట్టింది. ఈ ప్రాజెక్ట్ యొక్క జీరో తేదీ 01.06.2015 మరియు Project అమలులో ఉంది. ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రారంభ మూలధన వ్యయం రూ.25,099 (రూ.6.27Cr/MW) మరియు తాజా DPR ప్రకారం Project వ్యయం రూ.34,543 కోట్లకు (రూ.8.64Cr/MW) చేరినది.

ఇదే సమయంలో NTPC రామగుండం ఫేజ్-1, రూ.7.63 కోట్లు/మెగావాట్ల వ్యయంతో నిర్మించబడుతోంది.

ఈ ప్రాజెక్ట్ కు సంబంధించిన బొగ్గును ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లోని సింగరేణి గనుల నుంచి తీసుకోవాలని నిర్ణయించారు. ఈ బొగ్గును రైలు మార్గంలో రవాణా చేయాల్సి ఉంటుంది. బొగ్గు రవాణా ఖర్చు సంవత్సరానికి రూ.803 Cr @ రూ.550/MT ఉండవచ్చని అంచనా. ప్రస్తుతం రైల్వే లైన్ సింగిల్ ట్రాక్, ఇది ప్లాంట్ కార్యకలాపాలలో కొన్ని అవాంతరాలను కలిగిస్తుంది.

### (బి) రామగుండం వద్ద NTPC థర్మల్ పవర్ స్టేషన్

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లో తెలంగాణ కోసం ప్రత్యేకంగా 4000MW థర్మల్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. రామగుండంలో ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో ఫేజ్-1లో 2x800 మెగావాట్లు, ఫేజ్-2లో 3x800 మెగావాట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఫేజ్-I యొక్క మొదటి యూనిట్ పనిచేయడం ప్రారంభించబడింది మరియు రెండవ యూనిట్ పూర్తికావస్తోంది.

Project యొక్క రెండవ దశను, NTPC ఇప్పటివరకు చేపట్టలేదు.

### 2.6 ఛత్తీస్‌గఢ్ నుండి విద్యుత్తు:

తెలంగాణ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్‌లోని మార్వా థర్మల్ పవర్ స్టేషన్ నుండి 1,000MW విద్యుత్తును కొనుగోలు చేయడం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో 03.11.2014న MOU సంతకం చేసింది. అదనంగా 1,000 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చత్తీస్‌గఢ్‌ను అభ్యర్థించింది, అది కార్యరూపం దాల్చలేదు. మార్వా TPS యూనిట్-1 & 2 యొక్క కమర్షియల్ ఆపరేషన్ తేదీలు (COD) వరుసగా మే 2016

మరియు జూలై 2016లో ప్రకటించబడ్డాయి. అయితే, 765kV లాంగ్ టర్మ్ ఓపెన్ యాక్సెస్ (LTA) వార్ధా-నిజామాబాద్ DC లైన్ ప్రారంభించిన తర్వాత 04.05.2017న అందుబాటులోకి వచ్చింది. పవర్ షెడ్యూలింగ్ 06.05.2017 నుండి ప్రారంభమైంది. మార్వా థర్మల్ పవర్ స్టేషన్ యొక్క క్యాప్టివ్ కోల్ బ్లాక్ ప్రారంభించడంలో జాప్యము జరిగిన కారణంగా బొగ్గు సరఫరా అవసరికన్నా తక్కువగా ఉంది. దీని కారణంగా, తెలంగాణకు చత్తీస్‌గఢ్ నుండి సగటు(PLF) దిగువ చూపిన విధంగా విద్యుత్ సరఫరా జరిగినది.

| సంవత్సరం | PLF శాతంలో |
|---|---|
| 2017-18 | 72.51 |
| 2018-19 | 64.39 |
| 2019-20 | 27.33 |
| 2020-21 | 39.76 |
| 2021-22 | 19.71 |

ఛత్తీస్‌గఢ్‌లోని మార్వా ప్లాంట్ నుండి ఏప్రిల్, 2022 నుండి విద్యుత్ సరఫరా నిలిపివేయబడింది.

2000 మెగావాట్ల విద్యుత్తు లభ్యత అంచనాతో తెలంగాణ ప్రభుత్వం ట్రాన్స్మిషన్ కారిడార్ కోసం PGCIL ను అభ్యర్థించాలని TS డిస్కమ్ లను ఆదేశించడం అయినది.

కానీ పైన వివరించినట్లుగా, మొదటి 1,000MW విద్యుత్తు కూడా పూర్తిగా అందుబాటులోకి రాకపోవడంతో కారిడార్ పూర్తిగా ఉపయోగించబడలేదు TS డిస్కమ్ లు అదే సమయంలో పూర్తి 1,000 మెగావాట్లకు కారిడార్ ఛార్జీలు చెల్లించాల్సి వచ్చింది. ఉపయోగించని కారిడార్ కోసం చెల్లించిన నగదు మొత్తం వివరాలు దిగువ చూపబడ్డాయి:

| కాలం | ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కాంట్రాక్ట్ సామర్థ్యం కోసం చెల్లించిన ఛార్జీలు (Rs. Cr) | ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కోసం ఉపయోగించిన కారిడార్‌కు ఛార్జీలు (Rs. Cr) | ఉపయోగించని కారిడార్ కోసం చెల్లించిన మొత్తం (Rs. Cr) |
|---|---|---|---|
| మే 2017- మార్చి 2018 | 306.576 | 231.323 | 75.253 |
| ఏప్రిల్ 2018 - మార్చి 2019 | 373.420 | 245.106 | 128.314 |
| ఏప్రిల్ 2019- మార్చి 2020 | 428.262 | 131.367 | 296.895 |
| ఏప్రిల్ 2020 - అక్టోబర్ 2020 | 254.166 | 116.127 | 138.039 |
| మొత్తం | 1,362.424 | 723.923 | 638.501 |

## 2.7 TS TRANSCO కెపాసిటీ అడిషన్

వివిధ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలతో సహా విద్యుత్ డిమాండ్ పెరుగుదలకు అనుగుణంగా, దిగువ చూపిన విధంగా ప్రసార వ్యవస్థ యొక్క సామర్థ్యమును పెంచడం జరిగింది:

| EHT సబ్‌స్టేషన్‌లు | 02.06.2014 నాటికి | 01.12.2023 నాటికి | 02.06.2014 తర్వాత కమీషన్ చేయబడింది |
|---|---|---|---|
| 400 kV | 6 | 28 | 22 |
| 220 kV | 51 | 103 | 52 |
| 132 kV | 176 | 252 | 76 |
| మొత్తం సబ్ స్టేషన్లు (సంఖ్యలలో) | 223 | 383 | 150 |
| MVAలో పంపిణీలో పరివర్తన | 14,973 | 40,978 | 26,005 |
| లైను పొడవు (CKM) | | | |
| 400 kV | 1,683 | 6,583 | 4,900 |
| 220 kV | 5,559 | 9,515 | 3,956 |
| 132 kV | 9,137 | 12,347 | 3,210 |
| మొత్తం లైను పొడవు | 16,379 | 28,445 | 12,066 |

సమయానుకూలంగా ఎదురయ్యే పంపిణీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరఫరా వ్యవస్థ యొక్క సామర్థ్యమును పెంచడానికి చేపట్టాల్సిన అవసరం ఎంతగానో ఉంది.

## 2.8 TS డిస్ట్రిబ్యూషన్ కంపెనీల కెపాసిటీ అడిషన్:

ప్రసార వ్యవస్థకు అనుగుణంగా పంపిణీ వ్యవస్థ యొక్క సామర్థ్యమును కూడా డిమాండుకు అనుగుణంగా పెంచాల్సి ఉంది. సామర్థ్యపు పెంపుదల జరిగిన వివరాలు క్రింద పేర్కొన్న పట్టికలో చూపబడ్డాయి .

| పారామీటర్ | 02.06.2014 | 01.12.2023 |
|---|---|---|
| 33/11 kV సబ్ స్టేషన్లు (No.) | 2,138 | 3,221 |
| డిస్ట్రిబ్యూషన్ Transformers (No.) | 4.67 L | 8.79 L |
| 33 kV లైన్ పొడవు (Km) | 19,756 | 27,984 |
| 11 kV లైన్ పొడవు (Km) | 1.46 L | 2.18 L |
| LT kV లైన్ పొడవు (Km) | 3.22 L | 4.33 L |

## 3. విద్యుత్ సరఫరా స్థితి

### 3.1 స్థాపిత సామర్థ్యం బేస్ లోడ్ vs గత తొమ్మిది సంవత్సరాల డిమాండ్

బేస్ లోడ్ మరియు పీక్ డిమాండ్ మధ్య విస్తృత అంతరం ఉంది, ఇది కాలానికి అనుగుణంగా మరియు ఒక రోజులో కూడా చాలా వ్యత్యాసం ఉంటుంది. దీని ప్రకారం, రాష్ట్రంలోని వినియోగదారులకు విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా ఉండేలా సామర్థ్య ప్రణాళికను రూపొందించాలి.

గరిష్ట డిమాండ్ మరియు ఒప్పంద సామర్థ్యం వివరాలు క్రింద సూచించబడ్డాయి:

రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి గరిష్ట డిమాండ్ మరియు ఒప్పంద సామర్థ్యం

MW గణాంకాలలో


| క్రమ సంఖ్య | పారామీటర్లు | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 | as on 01.12.2023 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఒప్పంద కెపాసిటీ | 7,872 | 8,854 | 12,006 | 15,321 | 16,203 | 15,864 | 16,564 | 17,228 | 18,528 | 19,475 |
| 2 | బేస్ ఒప్పంద కెపాసిటీ | 4,495 | 5,171 | 7,024 | 8,281 | 8,958 | 8,569 | 9,458 | 9,578 | 9,583 | 10,269 |
| 3 | గరిష్ట డిమాండ్ మెట్ | 6,755 | 6,849 | 9,191 | 10,284 | 10,818 | 13,168 | 13,688 | 14,160 | 15,497 | 15,370 |

### 3.2 గరిష్ఠ డిమాండ్

వ్యవసాయ విద్యుత్తు వినియోగం కారణంగా ఒక రోజు వ్యవధిలోనే 5000 నుండి 6000 మెగా వాట్ల కనిష్ఠ గరిష్ఠ వ్యత్యాసం ఉంటుంది. దీని కారణంగా 15 నిముషాల సమయం లోనే ఉత్పత్తి సామర్థ్యాన్ని 500 మెగావాట్లు పెంచవలసి వచ్చింది.

దిగువ గ్రాఫ్ లో చూపినట్లుగా, ఉదయాన్నే డిమాండ్‌లో ఆకస్మిక పెరుగుదల ఉంది, ఇది అదనపు వ్యవసాయ వినియోగాన్ని ప్రతిబింబిస్తుంది. అదే సమయంలో సాయంత్రం వేళ వినియోగం లో ఆకస్మిక తగ్గుదల విద్యుత్తు వినియోగ నియంత్రణ సూచిస్తుంది.

గత పది సంవత్సరాలలో గరిష్ఠ డిమాండ్ నమూనా దిగువ సూచించిన విధంగా ఉంది:



### 3.3 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 (APRA 2014)లో ప్రత్యేక నిబంధనలు

APRA 2014 ప్రకారం, APకి 58.32% మరియు తెలంగాణకు 41.68% జనాభా నిష్పత్తిలో రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థల ఆస్తులు మరియు అప్పులను రెండు కొత్త రాష్ట్రాల మధ్య విభజించాలి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం స్థాపిత సామర్థ్యం 15,248.3 MW (RE మినహాయించి). భౌగోళిక స్థానం ప్రకారం, AP ప్రాంతంలో అందుబాటులో ఉన్న స్థాపిత సామర్థ్యం 8,997MW మరియు తెలంగాణ ప్రాంతంలో 6,251.3MW. అయితే తెలంగాణలో ఇంధన వినియోగం ఎక్కువగా ఉండేది. కొత్త రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో తగినంత విద్యుత్ అందుబాటులో ఉండేలా నిర్ధారించడానికి, గత 5 సంవత్సరాల వినియోగం ఆధారంగా విద్యుత్ విభజన కోసం కేంద్ర ప్రభుత్వం APRA 2014లో ప్రత్యేక నిబంధనలను రూపొందించింది. దీని ఫలితంగా తెలంగాణకు 53.89%, ఆంధ్రప్రదేశ్‌కు 46.11% నిష్పత్తిలో విద్యుత్తు పంపిణీ చేయబడింది. తద్వారా తెలంగాణకు 8,217మెగావాట్ల స్థాపిత సామర్థ్యం కేటాయించారు. జనాభా నిష్పత్తి ఆధారంగా ఉంటే, తెలంగాణకు స్థాపిత సామర్థ్యం 6,355 మెగావాట్లు కేటాయించబడింది. ఈ నిబంధన వల్ల తెలంగాణకు దాదాపు 1,800మెగావాట్ల అదనపు విద్యుత్ వచ్చింది.

### 3.4 నిర్దీత రంగాల వారీగా వినియోగం

2014-15 మరియు 2022-23లో రంగాల వారీగా ఇంధన వినియోగం యొక్క పోలికను దిగువ పట్టిక చూపుతుంది:

TSDISCOMs

2014-15 & 2022-23 ఎనర్జీ సేల్స్ డేటా (MUలు) నుండి మొత్తం ఇన్‌పుట్ శాతంతో సెక్టార్ వారీ వినియోగం

| క్రమ సంఖ్య | వర్గం | 2014-15 | మొత్తం ఇన్‌పుట్ శాతం | 2022-23 | మొత్తం ఇన్‌పుట్ శాతం |
|---|---|---|---|---|---|
| 1 | దేశీయ తక్కువ టెన్షన్ | 8601.56 | 19% | 13843.96 | 19% |
| 2 | మొత్తం పారిశ్రామిక వినియోగం | 11178.31 | 25% | 17489.02 | 24% |
| | - తక్కువ టెన్షన్ | 1025.73 | 2% | 1170.08 | 2% |
| | - అధిక టెన్షన్ | 10152.58 | 23% | 16318.94 | 23% |
| 3 | మొత్తం వాణిజ్య వినియోగం | 4322.60 | 10% | 7345.17 | 10% |
| | - తక్కువ టెన్షన్ | 2395.48 | 5% | 3952.10 | 5% |
| | - అధిక టెన్షన్ | 1927.12 | 4% | 3393.06 | 5% |
| 4 | వ్యవసాయ వినియోగం | 11671.24 | 26% | 19995.24 | 28% |
| 5 | లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు | 781.33 | 2% | 4221.35 | 6% |
| 6 | ఇతరులు | 2628.15 | 6% | 3809.09 | 5% |
| | నష్టాలు | | 13% | | 8% |
| | అమ్మకాల మొత్తం | 39183.19 | | 66703.83 | |
| | నికర విద్యుత్ కొనుగోలు (వాస్తవాలు) | 45047.04 | 100% | 72441.84 | 100% |

### 3.5 వ్యవసాయానికి సరఫరా

తెలంగాణలో 02.06.2014 నాటికి రాష్ట్రంలో 19.03 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. నేటికీ 27.99 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి.

ఈ మధ్య కాలంలో వ్యవసాయ రంగంలో ఇంధన వినియోగం కూడా 1.7 రెట్లు పెరిగింది.

ఇదే కాలంలో లిఫ్ట్ ఇరిగేషన్ విద్యుత్ వినియోగం మునుపటితో పోలిస్తే 5.66 రెట్లు పెరిగింది. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.

| క్రమ సంఖ్య | అంశం | 2014-15 | 2023-24 |
|---|---|---|---|
| 1 | కనెక్షన్‌ల సంఖ్య (లక్షల్లో) | 19.03 * | 27.99 |
| 2 | MUలో వార్షిక వ్యవసాయ వినియోగం | 11,671 | 19,995** |
| 3 | వ్యవసాయ గరిష్ట డిమాండ్ (in MW) | 3,500 | 6,003 |
| 4 | సగటున సరఫరా గంటలు | 6 hours | 19:22# |

* సంవత్సరం మొదలు

** ఆర్థిక సంవత్సరం 2022-23

\# ఏప్రిల్ - నవంబర్ 2023

## 4. ఆర్థిక స్థితి

### 4.1 TSGENCO

TSGENCO యొక్క ఆర్థిక స్థితి వివరాలు దిగువన చూపబడ్డాయి:

మొత్తం (రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | వివరాలు | 2 జూన్ 2014 నాటికి | ఆర్థిక సంవత్సరం 2014-15 | ఆర్థిక సంవత్సరం 2022-23 |
|---|---|---|---|---|
| 1 | ఆదాయం | | 5,430 | 15,922 |
| 2 | వ్యయం | | 5,359 | 15,449 |
| 3 | లాభం | | 71 | 473 |
| 4 | ఒక్కో యూనిట్ ధర (రూ.లలో) | | 3.52 | 5.07 |
| 5 | స్థిర ఆస్తులు (CWIP సహా) | 12,783 | 13,076 | 40,454 |
| 6 | ఇతర ఆస్తులు | 3,852 | 6,531 | 13,509 |
| 7 | **మొత్తం ఆస్తులు** | **16,635** | **19,607** | **53,963** |
| 8 | నికర విలువ | 3,866 | 4,291 | 6,535 |
| 9. | Project రుణాలు | 6,978 | 7,483 | 28,993 |
| | వర్కింగ్ క్యాపిటల్ రుణాలు | 684 | 1,906 | 3,805 |
| | మొత్తం అప్పులు | 7,662 | 9,389 | 32,797 |
| 10. | ఇతర అప్పులు | 5,107 | 5,927 | 14,631 |
| 11. | **మొత్తం అప్పులు** | **16,635** | **19,607** | **53,963** |

TSGENCO స్థిర ఆస్తులు రూ.12, 783 కోట్ల నుండి రూ.40,454 కోట్లకు అనగా 3.16 రెట్లు పెరిగాయి. అదే సమయంలో TSGENCO రుణాలు రూ.7,662 కోట్ల నుండి రూ. 32,797 కోట్లకు అనగా 4.28 రెట్లు పెరిగింది.

TSGENCO యొక్క ఇతర ఆస్తులు ప్రధానంగా డిస్కమ్‌ల నుండి రూ.9,743కోట్లు. SCCLకి సంబంధించి రూ.4,553 కోట్ల బకాయి ఉంది. అదనంగా, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు రూ.3,805 కోట్లకు పెరిగాయి.

### 4.2 TSTRANSCO ఆర్థిక స్థితి దిగువ విధంగా ఉంది:

మొత్తం (రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | వివరాలు | 2 జూన్ 2014 నాటికి | ఆర్థిక సంవత్సరం 2014-15 | ఆర్థిక సంవత్సరం 2022-23 |
|---|---|---|---|---|
| 1 | ఆదాయం | | 703.23 | 3,535 |
| 2 | వ్యయం | | 633.65 | 3,121.43 |
| 3 | **పన్నుకు ముందు లాభం (PBT)** | | **69.58** | **413.57** |
| 4 | స్థిర ఆస్తులు (CWIP సహా) | 4,356.5 | 5,429.25 | 19,062.38 |
| 5 | ఇతర ఆస్తులు (*) | 1,921.14 | 2,037.88 | 5,414.02 |
| 6 | **మొత్తం ఆస్తులు** | **6,277.64** | **7,467.13** | **24,476.40** |
| 7 | నికర విలువ | 968.76 | 1,007.90 | 2,330.29 |
| 8 | Project రుణాలు | 2,411.12 | 2,724.41 | 9,929.88 |
| 9 | వర్కింగ్ క్యాపిటల్ లోన్లు | 0 | 0 | 600.04 |
| 10 | **మొత్తం అప్పులు** | **2,411.12** | **2,724.41** | **10,529.92** |
| 11 | ఇతర అప్పులు (*) | 2,897.76 | 3,734.82 | 11,616.19 |
| 12 | **మొత్తం అప్పులు** | **6,277.64** | **7,467.13** | **24,476.40** |

ఇతర ఆస్తులలో ప్రధానంగా డిస్కమ్‌ల తరపున తీసుకున్న రుణం మొత్తం రూ.4,028 కోట్లు.

### 4.3 TSDISCOMs

TS డిస్కమ్‌ల ఆర్థిక స్థితి ఇలా ఉంది:

| క్రమ సంఖ్య | వివరాలు | మొత్తం (రూ. కోట్లలో) | | |
|---|---|---|---|---|
| | | 2 జూన్ 2014 నాటికి | ఆర్థిక సంవత్సరం 2014-15 | ఆర్థిక సంవత్సరం 2022-23 |
| 1 | ఆదాయం | | 22,873 | 50,135 |
| 2 | వ్యయం | | 25,392 | 61,238 |
| 3 | పన్నుకు ముందు లాభం/నష్టం | | -2,519 | -11,103 |
| 4 | స్థిర ఆస్తులు (CWIP సహా) | 6,680 | 7,468 | 16,575 |
| 5 | ఇతర ఆస్తులు | 7,489 | 9,896 | 42,557 |
| 6 | **మొత్తం ఆస్తులు** | **14,169** | **17,364** | **59,132** |
| 7 | నికర విలువ | -7,995 | -8,872 | -34,879 |
| 8 | ప్రాజెక్ట్ లోన్లు/ మూలధన వ్యయాలు | 3,749 | 2,559 | 6,113 |
| 9 | నిర్వహణ మూలధన రుణాలు | 7,034 | 9,188 | 29,114 |
| 10 | మొత్తం రుణాలు | 10,783 | 11,746 | 35,227 |
| 11 | ఇతర అప్పులు | 11,382 | 14,490 | 58,783 |
| 12 | **మొత్తం అప్పులు** | **14,169** | **17,364** | **59,132** |

పై పట్టికలో చూసినట్లయితే, 2022-23లో TSDiscoms రూ.11,103 కోట్లు నష్టాన్ని చవిచూశాయి. డిస్కమ్‌ల పోగుపడిన నష్టాలు రూ.62,461 కోట్లు. 2022-23లో నిర్వహణ మూలధనం కోసం డిస్కమ్‌ల తీసుకున్న రుణాలు రూ.29,114 కోట్లుగా ఉన్నాయి.

పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (PFC) నివేదికల ప్రకారం, TS డిస్కమ్‌ల ర్యాంకింగ్ 2015-16లో B+ నుండి 2021-22లో C-కి మరింత దిగువ శ్రేణికి చేరుకుంది. ఈ నివేదికల ప్రకారం, 2021-22లో రెండు డిస్కామ్‌ల నికర విలువ (–) రూ.30,876 కోట్లు.

## 5. TS డిస్కమ్‌ల ఆర్థిక ఇబ్బందులు

### 5.1 TS డిస్కమ్‌ల పేరుకుపోయిన నష్టాలు

TS డిస్కమ్‌ల నష్టాలు 02.06.2014 నాటికి రూ.12,186 కోట్ల నుండి 31.03.2023 నాటికి రూ.62,461 కోట్లకు పెరిగాయి. వాటి వివరాలు దిగువన పొందుపర్చడమైనది.

(రూపాయిలు కోట్లలో)

| ఆర్థిక సంవత్సరం | TSSPDCL | | TSNPDCL | | మొత్తం | |
|---|---|---|---|---|---|---|
| | సంవత్సరానికి నష్టాలు | సంచిత నష్టాలు | సంవత్సరానికి నష్టాలు | సంచిత నష్టాలు | సంవత్సరానికి నష్టాలు | సంచిత నష్టాలు |
| ప్రారంభ నిల్వ | | 8,641 | | 3,545 | | 12,186 |
| 2014-15 | 1,171 | 9,812 | 1,343 | 4,888 | 2,513 | 14,699 |
| 2015-16 | 2,369 | 12,181 | 1,010 | 5,898 | 3,380 | 18,079 |
| 2016-17 | 4,700 | 16,881 | 1,502 | 7,400 | 6,202 | 24,281 |
| 2017-18 | 3,925 | 20,806 | 1,561 | 8,960 | 5,485 | 29,767 |
| 2018-19 | 4,967 | 25,773 | 3,051 | 12,012 | 8,019 | 37,785 |
| 2019-20 | 4,940 | 30,713 | 1,116 | 13,128 | 6,056 | 43,841 |
| 2020-21 | 4,246 | 34,959 | 2,440 | 15,568 | 6,686 | 50,528 |
| 2021-22 | 627 | 35,586 | 204 | 15,772 | 831 | 51,358 |
| 2022-23 | 8,147 | 43,733 | 2,956 | 18,728 | 11,103 | 62,461 |
| **మొత్తం** | **35,092** | | **15,183** | | **50,275** | |

### 5.2 ఆర్థిక ఇబ్బందులకు కారణాలు

### (ఎ) వ్యవసాయ సరఫరా అంచనా వేయడంలో తేడా

వ్యవసాయ విద్యుత్ కోసం TSERC ఆమోదించిన అంచనా కన్నా డిస్కమ్‌లు సమర్పించిన అంచనా తక్కువగా ఉంది. అందువల్ల, టారిఫ్ ఆర్డర్ ప్రకారం వ్యవసాయానికి తక్కువ సబ్సిడీ అందించబడినది. ఈ వ్యత్యాసం వల్ల క్రింద చూపిన విధంగా డిస్కమ్‌లపై ఆర్థిక భారం పడుతోంది:

| సంవత్సరం | TSERC ద్వారా ఆమోదించబడిన వ్యవసాయ విక్రయాలు (MU) | డిస్కమ్‌ల ద్వారా అంచనా వేసిన వ్యవసాయ విక్రయాలు | మిగులు వ్యవసాయ విక్రయాలు (MU) | పెరిగిన వ్యవసాయ విక్రయాలు ఆమోదించబడిన నష్టాలతో (MU) | వాస్తవ సగటు విద్యుత్ ధర (రూ./ యూనిట్) | వ్యవసాయం కొరకు విద్యుత్‌ను అధికంగా విక్రయించడం వల్ల అదనపు ఖర్చు (రూ. కోట్లలో) |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3=2-1 | 4 | 5 | 6=(4*5)/10 |
| 2014-15 | 10,621 | 11,671 | 1,051 | 1,265 | 3.89 | 492 |
| 2015-16 | 10,658 | 11,190 | 532 | 645 | 4.46 | 288 |
| 2016-17 | 11,535 | 14,374 | 2,839 | 3,379 | 4.63 | 1,564 |
| 2017-18 | 11,765 | 18,240 | 6,476 | 7,680 | 4.5 | 3,456 |
| 2018-19 | 14,262 | 20,839 | 6,577 | 7,769 | 4.74 | 3,683 |
| 2019-20 | 14,262 | 17,958 | 3,696 | 4,329 | 4.61 | 1,996 |
| 2020-21 | 14,262 | 19,649 | 5,387 | 6,297 | 4.65 | 2,928 |
| 2021-22 | 14,262 | 19,144 | 4,882 | 5,691 | 4.87 | 2,771 |
| 2022-23 | 17,629 | 19,995 | 2,366 | 2,744 | 5.64 | 1,547 |
| **మొత్తం** | **1,19,256** | **1,53,061** | **33,806** | **39,798** | **4.60** | **18,725** |

వ్యవసాయ విద్యుత్ అంచనాలో వ్యత్యాసం కారణంగా డిస్కమ్‌లపై 31.03.2023 నాటికి అదనపు సంచిత ఆర్థిక భారం రూ.18,725 కోట్లు.

### (బి) స్వల్పకాలిక కొనుగోళ్లు

పునరుత్పాదక వస్తువుల కారణంగా విధించబడిన వైవిధ్యం మరియు డిమాండ్‌లో రోజువారి హెచ్చుతగ్గులు మరియు ప్లాంట్ల బలవంతపు అంతరాయాలను తీర్చడానికి, డిస్కమ్‌లు దిగువ చూపిన విధంగా స్వల్పకాలిక మార్కెట్‌ల నుండి విద్యుత్తును కొనుగోలు చేయడం జరిగింది.

| సంవత్సరం | విద్యుత్తు కొనుగోలు (MU) | మొత్తం ఖర్చు (Rs Cr) | సగటు రేటు (Rs/kWh) | కనిష్ఠ రేటు (Rs./kWh) | గరిష్ఠ రేటు (Rs./kWh) |
|---|---|---|---|---|---|
| 2014-15 | 7,767 | 4,174 | 5.37 | 1.70 | 15.10 |
| 2015-16 | 13,984 | 7,745 | 5.54 | 1.10 | 16.00 |
| 2016-17 | 6,187 | 2,893 | 4.68 | 0.70 | 7.51 |
| 2017-18 | 5,563 | 2,259 | 4.06 | 0.50 | 9.91 |
| 2018-19 | 6,434 | 3,318 | 5.16 | 1.50 | 20.00 |
| 2019-20 | 6,756 | 2,509 | 3.71 | 0.90 | 11.85 |
| 2020-21 | 7,609 | 2,476 | 3.25 | 0.70 | 9.88 |
| 2021-22 | 5,907 | 2,793 | 4.73 | 1.00 | 20.00 |
| 2022-23 | 9,553 | 6,163 | 6.45 | 1.20 | 20.00 |
| 2023-24 (నవంబర్ 23 వరకు) | 9,209 | 5,392 | 5.86 | 1.00 | 15.00 |
| **మొత్తం** | **78,970** | **39,722** | **5.03** | | |

### (సి) వాస్తవ పెరుగుదల మరియు ఇంధన ధర సర్దుబాట్లు

TSERC/CERC యొక్క "ట్రూ అప్" ఉత్తర్వుల ప్రకారం డిస్కమ్‌లు GENCO/NTPC లకు బొగ్గు ధరల పెరుగుదలపై (వాటికి సంబంధించిన సుంకాలు కాస్ట్ ప్లస్ ప్రతిపాదికన) కోసం చెల్లించాలని నిబంధనలను అమలులో ఉన్నాయి.

అంతేకాకుండా, డిస్కమ్‌లు ఖరీదైన విద్యుత్తు యొక్క అనివార్యమైన కొనుగోళ్ల కోసం కూడా "ట్రూ అప్" ను పొందవచ్చు.

డిస్కమ్‌లు ఇంధన ధర సర్దుబాటు మొత్తాన్ని (FCA) రూపంలో వినియోగదారుల నుండి భవిష్యత్తు బిల్లులో వసూలు చేసుకునే వెసులుబాటు ఉన్నది. గౌరవ TSERC

2016-17 నుండి 2022-23 సంవత్సరాలకు రూ.12,550 కోట్ల వరకు విద్యుత్ కొనుగోలును ఆమోదించింది. వినియోగదారుల నుండి ఈ మొత్తాన్ని వసూలు చేయకుండా ఉండటానికి, ఈ మొత్తాన్ని TSDISCOMలకు తిరిగి చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అట్టి మొత్తం ఇంకా విడుదల కావాల్సి ఉంది. దీనికి తోడు వినియోగదారుల నుండి వసూలు చేయని FCA మొత్తం రూ.2,378Cr ఉన్నది. యిట్టి మొత్తం రీయింబర్స్‌మెంట్ కోసం డిస్కమ్‌లు ప్రభుత్వానికి విన్నవించాయి.

### 5.3 ప్రభుత్వ బకాయిలు

కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ శాఖలు తమ విద్యుత్ వినియోగ ఛార్జీలను క్రమం తప్పకుండా చెల్లించడం లేదు మరియు దిగువ పట్టికలో చూపిన విధంగా బకాయిలు పెరుగుతున్నాయి.

## HOD వారీగా ప్రభుత్వ శాఖల బకాయిల పట్టిక

(రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | HOD పేరు | TSDISCOMS | |
|---|---|---|---|
| | | 02.06.2014 నాటికి బకాయిలు | 31.10.2023 నాటికి బకాయిలు |
| 1 | LIS మరియు ఇతర ప్రాజెక్ట్‌లు | 150.28 | 14193 |
| 2 | నీటిపారుదల శాఖ (కార్యాలయ సేవలు) | 3.75 | 92.04 |
| 3 | మిషన్ భగీరథ (LT+HT) | 35.40 | 3558.83 |
| 4 | పంచాయతీ రాజ్ శాఖ (మేజర్ & మైనర్) | 769.99 | 4393.99 |
| 5 | HMWS & SB | 362.04 | 3932.47 |
| 6 | మున్సిపాలిటీలు | 131.37 | 1657.81 |
| 7 | కార్పొరేషన్లు | 7.40 | 53.68 |
| 8 | GHMC & HMDA | 0.00 | 4.51 |
| 9 | హోం శాఖ | 15.65 | 27.69 |
| 10 | ఆరోగ్య వైద్య & కుటుంబ సంక్షేమ శాఖ | 12.06 | 48.42 |
| 11 | రెవెన్యూ శాఖ | 10.25 | 21.03 |
| 12 | పాఠశాల విద్యా శాఖ | 4.77 | 48.37 |
| 13 | ఉన్నత విద్యా శాఖ | 1.01 | 40.43 |
| 14 | సాంఘిక సంక్షేమ శాఖ | 0.09 | 0.50 |
| 15 | బీసీ సంక్షేమం | 3.24 | -1.27 |
| 16 | గిరిజన సంక్షేమ శాఖ | 0.85 | 6.55 |
| 17 | పశుసంవర్ధక శాఖ | 0.08 | 0.42 |
| 18 | పర్యాటక శాఖ | -0.20 | 2.45 |
| 19 | కేంద్ర ప్రభుత్వం | 82.55 | 720.34 |
| 20 | ఇతర రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు | 4.78 | 62.62 |
| 21 | ఇతర విభాగాలు (మార్కెట్ కమిటీ) | 0.00 | 0.20 |
| | **మొత్తము** | **1595.37** | **28842.72** |

### 5.4 నిర్వహణ మూలధన రుణాలు

పైన చర్చించిన డిస్కమ్‌ల ఆదాయ వ్యత్యాసాల కారణాల దృష్ట్యా, జనరేటర్‌లకు చెల్లించడానికి వారు బ్యాంకులు/ఆర్థిక సంస్థల నుండి రుణం తీసుకోవలసి

వచ్చింది. ఈ ప్రక్రియలో వడ్డీ వ్యయాన్ని డిస్కమ్‌లు భరించాలి. డిస్కమ్‌లు తీసుకున్న నిర్వహణ మూలధన రుణాల వివరాలు దిగువ చూపబడ్డాయి:

| క్రమ సంఖ్య | విద్యుత్ వినియోగం | 01.10.2023 నాటికి బకాయి మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|---|
| 1 | TSSPDCL | 17,437 |
| 2 | TSNPDCL | 12,145 |
| TS డిస్కమ్‌ల మొత్తము | | 29,582 |
| 3 | TS TRANSCO* | 824 |
| మొత్తము | | 30,406 |

* డిస్కమ్‌ల తరపున తీసుకున్నారు.

## 5.5 TS డిస్కమ్‌ల నెలవారి సగటు వసూళ్లు మరియు ఖర్చులు

పైన చర్చించిన వివిధ కారణాల వల్ల డిస్కమ్‌లు ప్రతి నెలా నగదు లోటును ఎదుర్కొంటున్నాయి. April నుండి నవంబర్ 2023 వరకు, దిగువ చూపిన విధంగా ప్రతి నెల సగటు నగదు లోటు రూ.1,386 కోట్లు:

(రూ. కోట్లలో)

| రాబడి | మొత్తం | వ్యయం | మొత్తం |
|---|---|---|---|
| వసూళ్లు | 2,726 | TSGENCO | 1,228 |
| సబ్సిడీ | 958 | TSTRANSCO | 339 |
| | | CGS& Others | 1,587 |
| | | Exchange | 651 |
| | | **Sub- Total** | **3,805** |
| | | రుణాల చెల్లింపు - అసలు | 558 |
| | | - వడ్డీ | 246 |
| | | జీతాలు | 461 |
| **మొత్తము** | **3,684** | **మొత్తము** | **5,070** |
| **లోటు** | | | **1,386** |

ఈ నగదు లోటు కారణంగా, జనరేటర్లకు చెల్లింపులు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి, దీని కారణంగా వారు ఈ బాధ్యతలను నెరవేర్చడానికి నిర్వహణ మూలధన రుణాలు తీసుకుంటున్నారు.

### 5.6 విద్యుత్ కొనుగోలు కోసం SCCLకి చెల్లించవలసినవి

పైన పేర్కొన్న నిర్వహణ మూలధన రుణాలను డిస్కమ్‌లు తీసుకున్నప్పటికీ, విద్యుత్ కొనుగోలు కోసం SCCLకి చెల్లింపులో ఇప్పటికీ కొరత ఉంది. విద్యుత్ సరఫరా కోసం SCCLకి చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.19,431 కోట్లు.

## 6. సారాంశం

రాష్ట్ర ఆర్థిక పురోగతిలో, రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలక పాత్ర పోషిస్తుంది. పరిశ్రమల అభివృద్ధికి, వ్యవసాయ రంగ పురోగతికి, సేవారంగం అభివృద్ధికి నమ్మకమైన విద్యుత్ సరఫరాయే వెన్నెముక. వైద్య రంగంలోని అత్యవసర సేవలకైనా, రవాణా మరియు సమాచార రంగాల మనుగడకైనా నాణ్యమైన విద్యుత్ సరఫరా చాలా ముఖ్యం.

రాష్ట్రంలోని ప్రజల నాణ్యమైన జీవన శైలిని సూచించేది కూడా విద్యుత్తే. మొత్తంగా చూస్తే, ఆర్థిక పరంగా, నిర్వహణ పరంగా విద్యుత్ రంగం పరిపుష్టంగా ఉండడం రాష్ట్ర మనుగడకు చాలా అవసరం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి టి ఎస్ జెన్ కో లో స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 4365.26 మెగావాట్లు. రాష్ట్రం ఏర్పాటుకన్నా చాలా ముందుగానే తెలంగాణలో 2960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు అవసరమైన ప్రణాళికలు, పనులు అప్పటి మా ప్రభుత్వం ప్రారంభించిది.రాష్ట్రం ఏర్పడిన తరువాత, ఉత్పత్తి ప్రారంభించిన ఈ కొత్త విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలే తరువాతి కాలంలో తెలంగాణలో నాణ్యమైన విద్యుత్తును అందించడంలో కీలక పాత్ర పోషించాయి.ముఖ్యంగా, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం రూపకల్పన సమయంలోనే తెలంగాణ విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, ఇక్కడి స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యానికి అదనంగా 1800మెగావాట్ల విద్యుత్ వచ్చే విధంగా కూడా అప్పటి మా ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలు చట్టంలో రూపొందించడం జరిగింది. రాష్ట్రం ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం మొదలుపెట్టి పూర్తి చేసినది కేవలం 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు మాత్రమే. ఈ ప్రాజెక్టు కూడా పూర్తి కావడానికి సుదీర్ఘ కాలం పట్టింది. ప్రమాణాలకు విరుద్ధంగా సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించడం వలన పెట్టుబడి వ్యయం కూడా గణనీయంగా పెరిగిపోయింది. మరొక ప్రాజెక్టు, బొగ్గు గనులకు అత్యంత దూరంగా నిర్మాణంలో వున్న 4000 మెగావాట్ల యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు వ్యయంలో కేవలం బొగ్గు సరఫరా అదనపు వ్యయమే సంవత్సరానికి రూ 800 కోట్లు. ప్రాజెక్టు జీవితకాలం 30 ఏళ్ళు అనుకుంటే, ఈ వ్యయం మరింత భారీగా ఉండబోతున్నది.

ఇప్పటిదాకా సమర్పించిన వివరాలను పరిశీలిస్తే, రాష్ట్ర విద్యుత్ రంగ ఆర్థిక పరిస్థితి చాలా ప్రమాదకర స్థితిలో ఆందోళనకరంగా వున్నదని అర్థమవుతుంది.

డిస్కం లు ఇప్పటిదాకా మూటగట్టుకున్న నష్టాల మొత్తం రూ 62,461 కోట్లు.

31 అక్టోబర్ 2023 నాటికి అప్పుల మొత్తం రూ 81,516 కోట్లు. ఈ అప్పుల మొత్తంలో రూ 30,406 కోట్లు కరెంటు సరఫరా చేసిన జనరేటర్లకు బకాయిలు చెల్లించడం కోసం తీసుకున్న రోజువారీ నిర్వహణ మూలధన రుణం. ఇవి కాకుండా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థలకు రూ 28,673 కోట్ల బకాయిలు ఇంకా చెల్లించవలసి వుంది.

విద్యుత్ కొనుగోళ్లలో డిస్కం లు ఇన్ని ఇబ్బందులు ఎదుర్కోవడానికి ముఖ్య కారణం, రాష్ట్ర ప్రభుత్వం లోని వివిధ శాఖలు ఏళ్లుగా చెల్లించని రూ 28,842 కోట్ల బకాయిలు. ఈ మొత్తం బకాయిలలో ఒక్క సాగునీటి శాఖ చెల్లించవలసిన బకాయిలు రూ 14,193 కోట్లు. ఇవి కాకుండా విద్యుత్ కొనుగోళ్ల వాస్తవ సర్దుబాటు ఖర్చుల (ట్రూ అప్) కింద గత ప్రభుత్వం డిస్కం లకు చెల్లిస్తానని మాట తప్పిన రూ 14,928 కోట్ల భారం డిస్కం ల ఆర్థిక స్థితిని మరింత కుంగదీశాయి.

ఈ పరిస్థితులలో కేవలం రోజువారీ మనుగడ కోసమే డిస్కంలు అలవికాని అప్పులు చేయవలసిన స్థితికి చేరాయి. విద్యుత్ కొనుగోళ్ళకు అవసరమైన నిధులను ఈ అప్పుల మార్గంలో సమకూర్చుకోవడం చాలా కష్టం. గత ప్రభుత్వం సకాలంలో  చెల్లింపులు జరపకపోవడం వలన, సంస్థలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోకపోవడం వలన ఇవాళ డిస్కం లు అప్పుల ఊబిలోకి కూరుకుపోయి వున్నాయి.

పైన పేర్కొన్న విధంగా వారసత్వంగా వచ్చిన ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, వాటిని అధికమించి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా మరియు పారదర్శక విధానాలు అవలంబించి రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించడానికి, మరియు వ్యవసాయ రంగానికి కూడా నాణ్యమైన ఉచిత విద్యుత్తు అందించడానికి కట్టుబడి ఉన్నది.

**భట్టి విక్రమార్క మల్లు**
**ఉపముఖ్యమంత్రి**
**(ఆర్థిక, ప్రణాళిక మరియు విద్యుత్)**